01ATP29_01ATP29.qxd 29-06-2024 PM 10:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 30 జూన్ 2024 పేజీలు : 04

# సామాజిక భద్రత పింఛన్లు తీసుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ

- ఎన్టీఆర్ రూ.35 నుంచి మొదలు పెడితే .. చంద్రబాబునేడు 4వేలు చేశారు
- కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జూన్ 29 ప్రభాతవార్త**

తెలుగు రాష్ట్రాల్లో సామాజిక భద్రతా పింఛన్లను ప్రవేశ పెట్టిందే.. తెలుగుదేశం పార్టీ అని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్‌ను అందించనున్న నేపథ్యంలో ఆమె రామగిరి మండలం వెంకటాపురంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35 చొప్పున పింఛన్ అందించడం ప్రారంభించారని, అది క్రమంగా పెంచుకుంటూ నేడు నాలుగు వేల రూపాయలకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మొదట 35 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ.75కు పెంచారన్నారు. వైఎస్ 2004 ఎన్నికల ప్రచారంలో 2వందల రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి 25 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2014 జూన్ 8న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1000కి పెంచారన్నారు. ఆ తర్వాత 1000 నుంచి 2వేలు చేసింది కూడా చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో 10రెట్లు పెంచి రికార్డు సృష్టించారన్నారు. జులై ఒకటిన జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ఇంటింటికీ సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు/గ్రామ కమిటీ అధ్యక్షులు/క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు/ఇతర పదవుల్లో ఉన్న నాయకులు అందరూ ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనాలని సునీత సూచించారు.

# ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సన్నద్ధం


జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 29 ప్రభాతవార్త**

వెలగపూడి ఏపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, డిపిఒ ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద జులై 1వతేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 1వతేదీనే వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జూలై 1వతేదీన ఉదయం 6 గంటల నుండి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది వారి మండలంలోని కొన్ని ప్రాంతాలను తనిఖీ చేయాలన్నారు. నియోజకవర్గం అధికారులు పెన్షన్ల పంపిణీని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం బ్యాంకుల నుండి అవసరమైన నగదు పూర్తిగా విత్‌డ్రా చేసుకుని పాయింట్ పర్సన్‌లకు అప్పగించాలన్నారు. పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదని, జిల్లాలో సజావుగా, విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ అడ్మిన్ అసిస్టెంట్ అజంతుల్లా పాల్గొన్నారు.

# ఈవిఎం యంత్రాలను పరిశీలించిన కలెక్టర్ అరుణ్‌బాబు



గిడ్డంగిలోని ఈవిఎం యంత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**ధర్మవరం, జూన్ 29 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ధర్మవరంలోని మార్కెట్‌యార్డులో భద్ర పరిచిన ఈవిఎంలను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల తర్వాత భద్రపరిచిన ఈవిఎంలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా ఈవిఎంలను పరిశీలించాలన్నారు. ఉత్తర్వులు మేరకు తాను రావడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో చేయడం జరిగిందని తెలిపారు. తదితర వివరాలను ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి ద్వారా త ఎలుసుకున్నారు. భద్రతపట్ల మరింత చొరవ చూపాలని డిఎస్‌పి శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు రమేష్, ఒకటో పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, పుట్టపర్తి ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పల్లిలో డయేరియా...





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రామస్థులు...

**రాయదుర్గం రూరల్, జూన్ 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి నరగామంలో గత కొన్ని రోజులుగా డయేరియాతో వాంతులు, విరోచనాలతో గ్రామస్థులు విలవిలాడుతున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో దాదాపు 25మందికి పైబడి వాంతులు, విరోచనాలతో ఆసుపత్రిపాలవుతున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలకు చెందిన వన్నూరుస్వామి, సునితమ్మ, ఇంద్రాక్షి, లక్ష్మి, గాలప్ప, సునీతమ్మ, బసవరాజు, బసన్న, లింగమ్మ, సిద్ధ, అనితమ్మ, బసవరాజు, ఆశావర్కర్ లక్ష్మి, దానమ్మ, షర్మిల, రాధమ్మలతో పాటు అనేక మంది వాంతులు, విరోచనాల బారిన పడుతున్నారు. గ్రామంలో వాంతులు,విరోచనాలు ఎక్కువ కావడంతో కణేకల్లు క్రాస్‌లో ఉన్న ఆర్డీటి ఆసుపత్రిలో దాదాపు 8మంది దాక చికిత్సలు పొందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. బళ్లారిలో కూడా సిద్దలింగప్ప, బసవరాజులు చికిత్సలు పొందుతున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో కూడా అనంతమ్మ అనే మహిళతో పాటు మరో ఇద్దరు చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. గత వారం రోజుల నుండి వైద్య సిబ్బంది గ్రామానికి వెళ్లి చికిత్సలు అందించినప్పటికి వాంతులు, విరోచనాలు ఆగడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు.

# తాగునీటి సరఫరా ఇబ్బందులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష


విలేఖర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:**

రాయదుర్గం పట్టణంలో తాగునీటటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులపై మున్సిపల్ అధికారులు మరియు విద్యుత్‌శాఖ అధికారులతో శనివారం ఆర్‌అండ్‌బి అథితి గృహంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో ఎక్కడ సమస్యలు ఉన్నాయో, సాంకేతికంగా ఎక్కడ అవరోదాలు ఏర్పడుతున్నాయో అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలను చూపించామన్నారు. ప్రధానంగా రాయదుర్గం నుండి కణేకల్లు వరకు 25కిలోమీటర్ల మేర ఒకే పైప్‌లైను ఉండటంతో ఇబ్బందులు గురవుతున్నాయని అధికారుతు తెలిపారు. ఈ మార్గ మధ్యంలో టి.వీరాపురం సబ్‌స్టేషన్ ఉందని, ఆ సబ్‌స్టేషన్‌కు అనుసందానం చేస్తే లైన్ సమస్య తీరుతుందని అధికారులు తెలపడంతో దీనికి అంగీకరించామన్నారు. రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. వెనుకబడిన రాయదుర్గం ప్రాంతంలో బోర్లల్లో నీరు ఉన్నా కనెక్షన్లు లేక చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే వారందరికి విద్యుత్ కనెక్షన్లు అందించాలని అధికారుకు సూచించారు. అదనంగా రాయదుర్గం పట్టణానికి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ తీగలు వీటన్నింటిపై ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. టిడ్కో ఇళ్ల వద్ద నూతనంగా సబ్‌స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఆ సబ్‌స్టేషన్ అక్కడ వస్తే శాంతినగర్, నేసేపేట తదితర ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్య లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. వీటికి అదనంగా అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం ద్వారానే శాస్వతమైన సరిష్కారం లభిస్తుందని వీటన్నింటిపై సమగ్రమైన నివేదికలు ఇవ్వాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ, మున్సిపల్ కమీషనర్ కిషోర్, విద్యుత్‌శాఖ ఏఈ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి కళాకారిణిలు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు


జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసిన కూచిపూడి కళాకారిణిలు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 29 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కూచిపూడి కళాకారిణిలు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం అనంతపురం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని వందన డ్యాన్స్ అకాడమీకి చెందిన కూచిపూడి కళాకారిణిలైన సాయిమైత్రి, జ్యోషిత, వర్షిని, నవ్య, సాహిత్య, నిహారిక అనే ఆరుగురు విద్యార్థినిలు అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూచిపూడి కళాకారిణిలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి కళలో నిష్ణాతులైన ఆరుగురు విద్యార్థినిలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్‌నాథ్ వద్ద మైనస్ 2 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూచిపూడి డ్యాన్స్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మరిన్ని రికార్డులు నమోదు చేయాలని ఇలాంటి ఘనతలు మరిన్ని సాధించాలని ఇందులో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ సందర్భంగా వందన డ్యాన్స్ అకాడమీకి చెందిన కూచిపూడి గురువు వందన భర్త ప్రవీణ్ మాట్లాడుతూ మే 13న తాడిపత్రి వందన డ్యాన్స్ అకాడమీకి చెందిన కూచిపూడి కళాకారిణిలైన సాయిమైత్రి, జ్యోషిత, వర్షిని, నవ్య, సాహిత్య, నిహారికలు ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం వద్ద మైనస్ 2 డిగ్రీల చలిలో ఉదయం 7 నుండి 8.30 గంటల వరు గంటన్నర పాటు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారన్నారు. అంతకుముందు రోజు 25 కిలోమీటర్లు ట్రెక్కింగ్ ద్వారా ప్రయాణం చేసి కేదార్‌నాథ్ ఆలయం వద్దకు 19 గంటల వ్యవధిలో చేరుకోవడం జరిగిందన్నారు. కేదార్‌నాథ్ ఆలయం వద్ద మైనస్ 2 డిగ్రీల చలిలో కూచిపూడి నృత్యం ప్రదర్శించడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ విషయమై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి సర్టిఫికెట్ అందించడం జరిగిందని తెలిపారు. అలాగే బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా పేరు నమోదు కావడం జరిగిందని మెయిల్ వచ్చిందన్నారు. భవిష్యత్తులో కైలాస పర్వతం వద్ద కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించేందుకు తాము సన్నద్ధం కావడం జరుగుతోందని తెలిపారు. గతంలోఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశీలో కూడా కూచిపూడి నృత్యం ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థినిలను అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి చెరువుకు నీరు ఇస్తాం - భూకబ్జాలను అరికడతాం

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


ఎమ్మెల్యే జయరాంను కౌన్సిలర్లు సత్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త**

గుత్తికి ప్రధాన నీటి వనరైన చెరువుకు హంద్రీనీవా జలాలు కేటాయిస్తామని, మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా నివారిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణ శివారు ప్రాంతంలో జరిగిన భూ కబ్జాలను అరికడతామని ఆయన స్పష్టం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మి, పద్మలతారెడ్డి, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. మున్సిపల్ అధికారులు, ప్రజారోగ్య సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు ఆయనకు శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపిక అందచేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తాగునీరు, వీధి దీపాల నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ ఆదాయంలో అధిక భాగం ట్యాంకర్ల నిర్వహణకు ఖర్చు అవుతోందని తద్వారా అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు పెనుభారంగా మారిన దినసరి సుంకం వసూలును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. 2014 టిడిపి హయాంలో శాశ్వత తాగునీటి నివారణకు చేపట్టిన 175 కోట్ల మిడ్‌పెన్నార్ ప్రాజెక్టు పనులు ప్రభుత్వం మారగానే స్తంభించిపోయాయన్నారు. తదుపరి పనులు కొనసాగలేదన్నారు. ఈ పథకాన్ని పూర్తి చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పలువురు కబ్జా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడిందన్నారు. పట్టణ శివారులోని సర్వేనెంబర్ 727లో 2.8 ఎకరాలు, 728లో 1.25 ఎకరాలు, 744లో 1.2 ఎకరాలు, 590లో 1.50 ఎకరాలు, సర్వేనెంబర్ 431లో పెద్దస్థాయిలో భూ కబ్జా జరిగిందన్నారు. ఈ అక్రమ వ్యవహారంపై రెవెన్యూ శాఖ ద్వారా కబ్జాదారుల నుండి విడిపించి స్వాధీనం చేసుకోవాలని కమీషనర్ శ్రీనివాసులుకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో పేదలకు ఇంటి నివేశన స్థలాలు కేటాయిస్తామన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి పరుచుకునేందుకు పార్టీలకు అతీతంగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కౌన్సినర్లు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జయరాంకు అధికారులు జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం


సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతున్న దృశ్యం

# దాడులు వ్యూహాత్మకమే

- వైఎస్‌ఆర్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ

**అనంతపురం, జూన్ 29 ప్రభాతవార్త బ్యూరో**

నేడు రాష్ట్రంలో కూటమి జరుపుతున్న దమన కాండ ఆంధ్రరాష్ట్ర ప్రతిష్టను దిగజార్చింది. ఎమర్జెన్సీని తలపిస్తున్నది. అందుకే వైఎస్‌ఆర్‌సిపి శ్రేణులు ఎమర్జెన్సీ నాటి స్ఫూర్తి, ఎన్టీఆర్‌ను బర్తరఫ్ నాటి పౌరుషం, సమైక్యాంధ్ర ఉద్యమ చైతన్యంతో ముందుకు సాగాలని వైఎస్‌ఆర్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ, అభివృద్ధి వికేంద్రీకరణ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కూటమి పన్నిన కుట్రలో పడకుండా, ప్రజలకు అండగా నిలబడాలి, వారు చేసిన అలవి కాని వాగ్దానాల, అమలుకు ప్రజల తరపున పోరాడాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం నుంచినే అతి కిరాతకంగా మానవత్వం మంటగలిసే పద్ధతులలో, బిహార్ సాయుధ ముఠాల వల్లె వైసీపీ కార్యకర్తలు, వారి ఆస్తులు, పార్టీ ప్రభుత్వ కార్యాలయాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ విగ్రహాలపై, చివరకు తమ గెలుపులో మొదటి వరుసలో నిలబడిన ప్రభుత్వ ఉద్యోగ, కార్మికులపై దాడులు చేయడం వ్యూహాత్మకమేనని చెప్పాలి. ఎందుకంటే కూటమి ప్రభుత్వం అలివిగాని, అంతులేని వాగ్దానాలను ప్రజలకు ఇచ్చింది వాటి అమలుకు 6 లక్షల కోట్లు అవసరమని ఆర్థిక నిపుణులు చెబుతున్న తరుణంలో వాటిని తక్షణం అమలు చేయకుంటే పేదలు వెంట పడతారని తెలుసుకొని, వాటి నుంచి దృష్టి మరల్చడం కోసం, వాటి గురించి మాట్లాడితేనే వణుకు పుట్టే విధంగా ఉండాలన్న వ్యూహంతో జరుగుతున్న రాక్షస క్రీడ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం

మిగతా 3లో...

# బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు


అమ్మవారిని దర్శించుకుని వస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు శనివారం ఉదయం బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నానరు. ఆలయ మర్యాదలతో ఆలయ ఈఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దర్శనం చేయించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**నార్పల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త**

నార్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చే రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బయట వున్న కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల భవనాన్ని పరిశీలించారు. పాత బస్టాండ్‌లో ప్రవహిస్తున్న మురుగునీరు వెంటనే తొలగించాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అదేవిధంగా పలు సమస్యలతో వచ్చిన ప్రజలతో మమేకమై మాట్లాడారు. గత ప్రభుత్వం వైద్య రంగానికి చేసిన అన్యాయం గురించి ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో భాగంగా పాత బస్టాండ్ మధ్యలో వున్న గాంధీ విగ్రహాన్ని తొలగించారని తిరిగి గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ఆలం నాగార్జుననాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, జనసేన పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ, మండల అధికారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఫించన్ల కోసం సచివాలయాలకు రాకండి.... కమీషనర్

రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:
పట్టణంలో ఉన్న లబ్దిదారులు ఫించన్ల కోసం సచివాలయాల వద్దకు రావద్దని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేదీన ఇంటివద్దే ఫించన్ల సొమ్మును అందజేస్తామన్నారు. ఎవరూ సచివాలయ వద్దకు రావద్దని ఆయన తెలిపారు. లబ్దిదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. సచివాలయ సిబ్బంది ద్వారా సోమవారం ఉదయాన్నే సచివాలయం ఉద్యోగస్తులు ఇంటింటికి వెళ్లి నగదు అందజేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటి సభ్యులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను శనివారం మల్లాపురం విప్రమలై లక్ష్మినరసింహస్వామి దేవాలయం కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో కాలవ శ్రీనివాసులకు శాలువా, పూలహారంతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామ్మూర్తి స్వామిజీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాజకీయాల్లో ఉన్నతస్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు. దీంతోపాటు లక్ష్మినరసిహస్వామి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్.తిప్పేస్వామి, కమిటి సభ్యులు ధర్మన్న, జిఎన్.నరసిహులు, ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, ఎం.వెంకటేశులు, కమలాక్షుడు, గురురాఘవేంద్రప్రసాద్, తిమ్మారెడ్డి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బయాలజీ ఉపాధ్యాయిని పద్మావతి పదవీ విరమణ

### - ఘనంగా వీడ్కోలు పలికిన అధ్యాపకులు-బంధుమిత్రులు


చాపిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన బయాలజీ ఉపాధ్యాయిని పద్మావతి

కళ్యాణదుర్గం,జూన్ 29 ప్రభాతవార్త
మండల పరిధిలోని చాపిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పద్మావతి టీచర్ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శనివారం చాపిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు అధ్యక్షత వహించగా, ములకలేడు హెడ్‌మాస్టర్ నారా నరసింహులు,విశ్రాంత సాంఘిక సంక్షేమాధికారి వెంకటలక్ష్మయ్య, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి సహచర అధ్యాపక బృందం, మాజీ ఎంఇఓ పర్వతయ్య,సోమశేఖర్,మాజీ ఎంపిపి శివశంకర్, కరణం మల్లికార్జునబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ బయాలజీ ఉపాధ్యాయిని శ్రీమతి.పద్మావతి విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణగా మెలిగేవారని, నిబద్ధతతో పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దారని అన్నారు.పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను కూడా విద్యార్థులకు బోధించేవారన్నారు.పదవీ విరమణ చేసినా కొంతకాలం విశ్రాంత ఉపాధ్యాయినిగా పాఠశాలలో స్వచ్ఛంద సేవలు అందించాలని విజ్ఞప్తి చేసారు.అనంతరం విశ్రాంత అంగ్లోపన్యాసకులు మల్లికార్జున,పద్మావతి దంపతులను పాఠశాల అధ్యాపకబృందం,బందువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తుల దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాట విన్యాసాలు అలరించాయి. అనంతరం భోజన విందుతో సమావేశాన్ని ముగించారు.

## నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..



రాయదుర్గం రూరల్, జూన్ 29 ప్రభాతవార్త:
మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళహారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

## టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి.. పరామర్శించిన టిడిపి నేతలు


నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త
కళ్యాణదుర్గం మున్సిపాలిటీ గూబనపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త హనుమం తప్ప వన్నమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. నియోజక వర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు డి.సర్మస్ వలి వారి పార్థివ దేహాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలా అండగా తోడుగా ఉంటుందని అన్ని సహాయ సహకారాలు సమకూర్చుతామని మరోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లికార్జున, దొనస్వామి, పెద్దన్న, గోవిందప్ప, తిమ్మరాజులు, విరూపాక్షి, సుధాకర్, సునీల్, ఎర్రిస్వామి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ, విద్య చైతన్యమే ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతుల లక్ష్యం

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి


కరపత్రాలను విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

లేపాక్షి, జూన్ 29 ప్రభాతవార్త
విద్యార్థుల్లో విద్య సామాజిక చైతన్యంతో పాటు రాజకీయ చైతన్నాన్ని కలిగించడమే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సదస్సు ముఖ్య లక్ష్యమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడలో జూలై 8,9,10 తేదీల్లో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులకు సంబంధించి కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో వైద్యా చైతన్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. విద్యా రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేందుకు అందరూ సిద్ధంగా వుండాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో వుండగా విద్యాభివృద్ధికి అమలు చేస్తామన్న పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిగ్రీ అడ్మిషన్లను ఆఫ్‌లైన్ ద్వారా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా వున్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జూలై 8,9,10 తేదీల్లో కాకినాడలో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి ఫ్లెక్సీని తొలగించని అధికారులు


మాజీ ముఖ్యమంత్రి ఫ్లెక్సీని తొలగించకుండా ఉంచేసిన అధికారులు

శెట్టూరు, జూన్ 29 ప్రభాతవార్త
ప్రభుత్వం మారి దాదాపుగా నెల రోజులు కావొస్తున్న ఇంకా ప్రభుత్వ భావనల దగ్గర కనిపిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలు, శెట్టూరు మండలం ములకలేడు గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం వద్ద మాజీ ముఖ్యమంత్రి ఫ్లెక్సీలని తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు.

## 19వ వార్డుకు సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేల ఫోటోల అందజేత


ఫోటోలను అందజేస్తున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త
శనివారం 19వ వార్డు సంబంధిత తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బందిని కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం పింఛన్‌దారులకు జూన్ 1వ తేదికి సోమవారం ఉదయం 6 గంటలకు రూ.7 వేల అందిస్తున్నట్లు అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ విధంగా పింఛన్ అందజేస్తున్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు అందరూ ఇందులో భాగస్వాములై పాలుపంచుకుంటామని తెలియజేశారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముగ్గురు ఫోటోలను సచివాలయంలో తగిలించడం జరిగింది. 19వ వార్డు సభ్యులందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంచడం జరిగింది.


## అంకిత భావంతోనే సేవలు అందించిన ఉద్యోగులకు గుర్తింపు

### - సిపిఓ విజయ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఓ విజయ్‌కుమార్.

శ్రీసత్యసాయి జిల్లా జూన్ 29 ప్రభాతవార్త
అంకితభావంతో ప్రజలకు అందించిన సేవల వల్లె ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్‌లో గణాంకాల అధికారిగా పనిచేస్తున్న రమేష్ పదవీ వరమణ సందర్భంగా సాయి ఆరామం అతిధి గృహంలో ఘనంగా సత్కరించారు.ఉద్యోగ సంఘా నాయకులు పలువురు ఉద్యోగులు ఈ అత్మీయ సత్కారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఓ మాట్లాడుతూ రమేష్ తన విధి నిర్వహణలో అంకితభావంతో నిబద్ధతతో క్రమశిక్షణతో నిజాయితీగా పనిచేసి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు.ప్రతి ఉద్యోగికి పదవివిరమణ ఒక మైలురాయి వంటిది అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందిచడంలో ఉద్యోగులు బంధువులు శాలువాలు పూలమాలలతో రమేష్‌ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏడి ప్రకాష్,ఏపిఆర్ఓ ఫక్రుద్దిన్ మాజి ఎన్జీఓ నాయకులు నరసయ్య వైఎస్ఓ పద్మావతి ఎస్ఓ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్మెన్ పదవీ విరమణ వీడ్కోలు సభ


పదవీవరమణ పొందిన లైన్మెన్‌తో కార్యాలయ సిబ్బంది

గోరంట్ల జూన్ 29 ప్రభాతవార్త
గోరంట్ల మండల విద్యుత్ లైన్మెన్ రమ్మోహన్ రెడ్డి పదవీవిరమణ సందర్భంగా వీడ్కోల సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల పరిధిలో గల గుమ్మయ్యగారి పల్లి వద్ద ఉన్న సబ్‌స్టేషన్ కార్యయలం ఆవరణలో విద్యుత్ మండల అధికారి ఏడి శర్వానన్ ఏఈ కృష్ణశ్రీనివాసులు మరియు కరెంట్ ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పదవీ విరమణ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మరియు వారి పత్నికి పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది,ప్రజలు పాల్గిన్నారు.

## పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాల వితరణ


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ నాగవెంకటేష్ దంపతులు

గుంతకల్లు, జూన్ 29 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీసరస్వతి విద్యామందిరం ఇంగ్లీష్ మీడియం ఉన్నతపాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు శనివారం ప్రముఖవైద్యులు డాక్టర్ పత్తి హిమబిందు, డాక్టర్ నాగవెంకటేష్ దంపతులు పాఠ్యపుస్తకాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ప్రతిభ వుండి చదువుకునే స్తోమతలేని పేద విద్యార్థులకు తమవంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అలాగే రిటైర్ట్ లెక్చరర్ జి.రామాంజినేయులు పేద విద్యార్థులకు తనవంతుగా 26 వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ మెంబర్లు దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్‌నాయుడు, పాఠశాల కమిటీ కార్యదర్శి అశ్వత్థమ్మ, రిటైర్డ్ ఎంఇఒ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, జూన్ 29 ప్రభాతవార్త
జూలై 8,9,10 తేదీల్లో కాకినాడలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, వెంకట్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ లక్ష్మయ్య చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, రోహిత్, లెనిన్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## "గేట్స్"లో డ్రోన్ల కేంద్రం ఏర్పాటు


డ్రోన్ల తయారీపై ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త
గుత్తి శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో డ్రోన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ఎండి రఘునాథరెడ్డి తెలిపారు. చెన్నైకి చెందిన గరుడ ఎయిరోస్పేస్ సంస్థ ఈ తయారీ కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిందని ఈ మేరకు వారికి కళాశాల ప్రాంగణంలో స్థలం కేటాయించామన్నారు. ఈ యూనిట్‌లో రైతులకు అవసరమైన వివిధ రకాల డ్రోన్లను తయారు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రోన్ల తయారీ అంశంలో శిక్షణ, ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నామ న్నారు. డ్రోన్ సర్వీసులు పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం గరుడ ఎయిరోస్పేస్ ప్రతినిధులు కళాశాల యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్, ఏఇ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నిర్వహణలో వేతనం ఇవ్వాలని వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం


గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించినందుకు వేతనం ఇవ్వాలని రెవెన్యూ సహాయకుల సంఘం కోరింది. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన సహాయ ఎన్నికల అధికారులు, రికార్డు అసిస్టెంట్లు, తదితరులకు ఒక నెల గౌరవవేతనం ఎన్నికల కమీషన్ చెల్లిస్తోందన్నారు. తాము కూడా ఎన్నికల ప్రక్రియలో భాగంగా వారితో పనిచేసిన దృష్ట్యా తమకు ఒక నెల గౌరవవేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహశీల్దార్ భారతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు సుధాకర్, చిరంజీవి, జగన్నాథ్, రాంప్రసాద్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామసభలు

అమరాపురం, జూన్ 29 ప్రభాతవార్త
మండలంలోని హేమావతి, శివరం, హాలుకూరు గ్రామ సచివాలయాల వద్ద సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై గ్రామసభలను నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఓ జగదీష్, డిఆర్‌పి చిరంజీవి, జెఇ జగదీష్, వైస్ఎంపిపి కృష్ణమూర్తి, సర్పంచులు మంజుల చిత్తప్ప, శివలింగప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు హెన్రీ అరుణ్‌కుమార్, తిరుమలగౌడ్, గంగప్ప, మంజునాథ్, బిఎఫ్‌టి హనుమంతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌పిలు సంబంధిత గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనుల వివరాలు వివరించడంతో పాటు తనిఖీ వివరాలను వివరించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలో పంపిణీ చేస్తున్న ఫించన్లు వివరాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు రాహిత్, జయరంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు ఓబులేసు, సుధాకర్, రంగస్వామి, నాగరాజు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మూర్తి, సీనియర్ మేట్ దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## వైకాపా సింగిల్ విండో అధ్యక్షులు బండి వెంకటరెడ్డి మృతి తీరని లోటు....


మృతి చెందిన బండి వెంకటరెడ్డి ఫైల్‌ఫోటో

డి.హీరేహాళ్, జూన్ 29 ప్రభాతవార్త:
డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెల పల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో అధ్యక్షులు మరియు వైయస్ఆర్‌సీపీ లీడర్ బండి వెంకటరెడ్డి శనివారం సాయంకాలం మృతి చెందడం తీరని లోటని వైయస్ ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మా రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామం లో మంచి మనిషిగా, మంచి వ్యక్తిగా, అందరితో కలుపుగోలు మనస్తత్వం అని, ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి మరియు వైయస్ఆర్‌సీపీ పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కోసం ఇన్ని రోజులు అందించిన సేవలు మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ఈ విషాద సంఘటన జరిగిన నేపథ్యంలో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయన్నారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనో ధైర్యాన్ని ప్రసాదిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయుడి పదవి విరమణ..


ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

డి.హీరేహాళ్, జూన్ 29 ప్రభాతవార్త:
మండల పరిధి లోని కాదలూరు ప్రైమరీ స్కూల్ పాఠశాలలో ఎంటి ఎస్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇన్నయ్య పదవి విరమణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు భారతి అధ్యక్షతన చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయులు ఇన్నయ్యను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 షానోవర్‌బాషా, సర్పంచ్ లీలావతి, యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆర్.మోహన్‌బాబు, ప్రధాన కార్యదర్శి జి.రామాంజినేయులు, యూటిఎఫ్ మండల నాయకులు హరినాథ్, రమేష్, పాఠశాల సిబ్బంది బి.హరిత గౌడ్, బిటి. పద్మావతి, పి.మాధవి, నాగరాజు, ఎంటిఎస్ ఉపాధ్యాయులు శంకర్, ఈశ్వర్‌రెడ్డి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సర్వసాధారణం...

### - శేష జీవితం పుణ్యకార్యాలతో గడపాలి....ఎంఈఓ


పదవీ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

కణేకల్లు, జూన్ 29 ప్రభాతవార్త:
ఉద్యోగస్థులకు పదవి విరమణ సర్వసాధారణమని, మిగిలిన శేష జీవితం పిల్లలతోను, పుణ్య కార్యాలయాలతోను గడపాలని మండల విద్యాధికారి భవాని శంకర్ అన్నారు. కణేకల్లు పట్టణంలోని మండల పరిషత్ హిందూ బాలల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ పదవి విరమణ సభ టి.శేషారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ బిఎస్‌హెచ్‌ఎం పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భవానిశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శేషారెడ్డి క్రమశిక్షణతో మంచి తనంతో విద్యార్థులతోనూ, ఉపాధ్యాయులతోనూ అన్యోన్యంగా ఉండేవారని అన్నారు. ఉపాధ్యాయులు గానీ, ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందు పడి వారి సమస్యను తీర్చే వారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుడు పదవీ విరమణ ద్వారా మనకు దూరం అవడం విచారకరమన్నారు. తనతోటి ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భవానిశంకర్, ఉపాధ్యాయులు జమయరామిరెడ్డి, మోసెస్ శివారెడ్డి, వెంకటాచలపతి, వెంకటేశులు, ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి...


పదవీ విరమణ పొందుతున్న కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమీషనర్

రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:
మున్సిపాలిటి పరిధిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు పట్టణానికి ఎనలేని సేవలు అందించారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప మరియు మున్సిపల్ కమీషనర్ కిషోర్‌లు కొనియాడారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న పారిశుద్ధ్య కార్మికులు వేమనారాయణ, నారాయణమ్మ, కులసుంబిలను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసే పనిని గౌరవిస్తూ పదవీ విరమణ పొందుతున్న పారిశుద్ధ్య కార్మికులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మీ జీవితం కొనాసగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ప్రశాంతి, గౌని లావణ్య, బుళ్లారి జ్యోతి, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్ పొరాళ్ల శివ, భీమనపల్లి దివాకర్, ఇస్మాయిల్, నిజాముద్దీన్, గంగాధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ జగదీష్, మున్సిపల్ శానిటరి మేస్త్రీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఒ


సచివాలయాన్ని సందర్శించిన దృశ్యం

అమరాపురం, జూన్ 29 ప్రభాతవార్త
మండలంలోని మద్దనకుంట గ్రామంలోని సచివాలయాన్ని శనివారం ఎంపిడిఓ మునిస్వామి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించడంతో పాటు నేటితో పదవీ విరమణ జరుగుతుండడం దృష్ట్యా సచివాలయం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా అమరాపురం మండలానికి ఎంపిడిఓగా మునిస్వామి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఎలాంటి వివాదాలు లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు కరోనా సమయంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి ప్రభుత్వ ఆదేశాలను పాటించడంతో పాటు ప్రజలకు మనోధైర్యాన్ని నింపిన అధికారిగా మన్ననలను ప్రజల నుండి పొందారు. ఇలాంటి అధికారి నేడు పదవీ విరమణ పొందుతున్న కూడా తన పనితనంలో మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పాటించి కార్యాలయాలకు వెళ్లి తన విధులు నిర్వహించడం ఉద్యోగం పట్ల ఆయనకున్న అంకితభావం పట్ల అధికారులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

03ATP29_03ATP29.qxd 29-06-2024 PM 10:29 Page 1



## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన కుంచపు గంగాధర్



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి నోట్ బుక్కులు అందిస్తున్న కుంచపు గంగాధర్

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని శనివారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో జిల్లా బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు కుంచెపు గంగాధర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. ఆకులేడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రాజు ప్రమాద వశాత్తు మరణించడం జరిగిందని, ఆమె దృష్టికి తీసుకొచ్చారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ఆకులేడు గ్రామానికి వచ్చి రాజు కుటుంబాన్ని కలుస్తానని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎంటిఆర్ శ్రీరాములు, నరేష్, శ్రీనివాసులు, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి శ్రేణులు

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పింఛన్ లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం గల కరపత్రాలను శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గ్రామంలోని లబ్ధిదారులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జులై 1వ తేది పింఛన్లు మీ ఇంటి వద్దకు వచ్చి సచివాలయ ఉద్యోగులు అందజేస్తారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను ఒకేసారి వెయ్యి పెంచి ఇస్తున్నట్లు, అలాగే దివ్యాంగులకు 3వేల నుంచి 6 వేలకు పెంచినట్లు వారు తెలిపారు. జులై 1వ తేదిన ప్రతి పింఛన్ దారునికి 7వేలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు సి.వెంకటేష్, బండి వెంకట నారాయణ, ఎం.ఎరిస్వామి, ఆంజినేయులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న శనివారం పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌గౌడ్‌ను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు బయపురెడ్డి, రాజేష్, ఇతర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఎంవి బయోపెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తనిఖీ



బయోపెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జూన్29 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల పరిధిలో గల పంగల్ రోడ్డులోని ఎంవి బయలాజికల్ బయోఫర్టిలైజర్స్ అండ్ బయోపెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ల్యాబ్, రిజిస్టర్‌ను జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, రూరల్ మండల ఏఓ శశికళ, ఏడి కార్యాలయ టెక్నికల్ ఏఓ బాలా నాయక్‌ల శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బయో పెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌యూనిట్‌లో ఏలాంటీ పోరపాటు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అలాగే ల్యాబ్‌ను ఏప్పటికి అప్పుడు పరిశీలించు కోవాలన్నారు. రిజిస్టర్‌ను పక్కగా అమలుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మురళీకృష్ణ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఎక్కిన ఎస్జీటి విద్యార్థులు

- నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం చిన్న చూపు
- 117 జీవో రద్దు చేయాలని ప్రభుత్వానికి నిరుద్యోగుల విన్నపం



నిరసన తెలియజేస్తున్న నిరుద్యోగులు, నాయకులు



కలెక్టర్‌తో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

భారతదేశంలోని కరువు జిల్లా అనంతపురంలో నిరుద్యోగులు అత్యధిక శాతంలో ఉన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఉద్యోగులు ఆరు సంవత్సరాలుగా వేచి చూస్తున్నప్పటికీ జగన్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగులను మోసం చ ఏయడం జరిగింది. కూటమి ప్రభుత్వం కూడా తొలి సంతకం డిఎస్సీపైన సంతకం చేయడంతోపాటు జీవో నెంబర్ 117ని రద్దు చేస్తామని చెప్పడం జర ఇగింది. ఎస్జిటి పోస్టులను 183 నుంచి 1500పైగా పెంచాలని ఎస్జిటి విద్యార్థులు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ దగ్గర ఎస్జీటీ అభ్యర్థులు ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు రమణ, సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ.. పోస్టులకు సిద్ధమయ్యే వారి సంఖ్య దాదాపు 40వేలకుపైగా ఉన్నారన్నారు. కానీ దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అనంతపురంజిల్లాకి కేవలం 183 మాత్రమే కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, కార్యదర్శి ఉమామహేష్, నాయకులు సమీర్, పవన, నిరుద్యోగ అభ్యర్థులు విష్ణువర్ధన్, ఓం ప్రకాష్, స్వర్ణలత, సదియ హేమంత్, గంగాధర్ 300 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

## విన్సెంట్ ఫెర్రర్ వెటరన్ క్రికెట్ టోర్నమెంట్

- అనంతపురం వర్సెస్ హైదరాబాద్ జట్ల మధ్య ఫైనల్స్





ఫైనల్స్‌కు చేరిన అనంత,హైదరాబాద్ టీమ్స్

అనంతపురం క్లాక్‌టవర్,జూన్ 29,ప్రభాతవార్త

విన్సెంట్ ఫెర్రర్ వెటరన్ క్రికెట్ టోర్నమెంట్ నందు అనంతపురం వర్సెస్ గంటూరు మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి గుంటూరు బ్యాటింగ్ ఎంచుకుంది. గుంటూరు 13.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 67 పరుగులు సాధించింది.బ్యాటర్ మనోజ్ సాయి 33 పరుగులు,బౌలర్ కెవస్ షాహబుద్దీన్ అద్భుత బౌలింగ్ చేసి 5 వికెట్లు తీశాడు.అనంతరం అనంతపురం జట్టు 11.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి విజయం సాధించారు.బ్యాటర్ ప్రదీప్ 35 పరుగులు,నాగేంద్ర ప్రసాద్ 15 పరుగులు,కెప్టెన్ నాగప్ప 6 పరుగులు నాటౌట్,బౌలర్ మనోజ్ సాయి 2 వికెట్లు తీశారు.అనంతపురం 7 వికెట్ల తేడాతో గెలచి ఫైనల్స్‌కు చేరింది.ఏసీజీ గ్రౌండ్ నందు హైదరాబాద్ వర్సెస్ నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 170 పరుగులు సాధించారు.బ్యాటర్ రవికుమార్ 72 పరుగులు,గిరి 28 పరుగులు చేశారు.బౌలర్లు రాజక్రిష్ణ 4 వికెట్లు,ఉమా మహేష్ 3 వికెట్లు తీశారు.నెల్లూరు జట్టు 16 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేశారు.బ్యాటర్ హరిక్రిష్ణ 18 పరుగులు చేశారు.హైదరాబాద్ 102 పరుగుల తేడాతో విజయం సాధించాంది.అంపైర్లు బి.వెంకటేష్, ఎం.వెంకటేస్, స్కోరర్ మహేంద్ర.నేడు ఫైనల్ మ్యాచ్ అనంతపురం వరెసస్ హైదరాబాద్ జట్ల మధ్య జరుగును.

## విద్యార్థులకు నగదు బహుమతి



విద్యార్థికి నగదు బహుమతి అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 29 ప్రభాతవార్త

పుట్లూరు జెడ్‌పి పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం నగదు బహుమతులు అందచేశారు. పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానసభ నిర్వహించారు. ఇందులో భాగంగా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్ చేతుల మీదుగా కళ్యాణి, భౌతమి, ప్రణతి విద్యార్థులకు నగదు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలుపుకున్న చంద్రబాబు

- హర్షం వ్యక్తం చేసిన జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్

ఓబుళదేవరచెరువు, జూన్ 29, ప్రభాతవార్త



మ్యానిఫెస్టోలో అవ్వాతాతలకు, దివ్యాంగులకు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఇతర వర్గాలకు పింఛన్‌ను ఒకే సారి రూ 4వేలు, రూ 6 వేలు, రూ 10వేలు, రూ 15వేలు ఏప్రిల్ నుంచే ఇస్తామని చెప్పిన హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిలుపుకున్నారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మహమ్మ దాబాద్ క్రాస్‌లో విలేకరులతో మాట్లాడుతూ....పేదల పక్షపాతి, సంక్షేమ ప్రధాత స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇక నుంచి ఆయా వర్గాలకు ప్రతి నెలా ఒకటవ తేదీనే ఇంటి వద్దనే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక సమస్యలు ఉన్నప్పటికి రాష్ట్రంలో 65 లక్షలపైబడిన లబ్ధిదారులకు రూ 819 కోట్లు రాష్ట్ర ప్రభుత్వంపై అధనపు భారం పడుతున్నా లెక్క చేయకుండా ఎన్టీఆర్ భరోసా ఫించన్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగిస్తారనడంలో సందేహం లేదన్నారు. టిడిపి కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు చిరకాలం గుర్తుంటాయి



పదవీ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఓబుళదేవరచెరువు, జూన్ 29, ప్రభాతవార్త

ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగి సేవలు చిరకాలం గుర్తుంటాయని పలువురు పేర్కొన్నారు. మండలంలోని గౌనిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ నరసింహులు శనివారం పదవీవిరమణ గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ....రికార్డు అసిస్టెంట్ నరసింహులు సేవలు ఎనలేనివన్నారు. ఉద్యోగిలా కాకుండా శ్రేయోభిలాషిలా అందరి హృదయాల్లో నిలిచాడన్నారు. తన శేష జీవితం ఆనందంగా, సుఖమయంగా, ఆయుర్‌ఆరోగ్యాలతో ఉండాలని వారు అకాంక్షించారు. అనంతరం దుశ్శాలువలు, పూలమాలలతో ఆయన్న ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ కన్వీనర్ సతీమణి దినకర్మకు హాజరైన మాజీ మంత్రి పల్లె

అమడగూరు, జూన్ 29 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

మండలంలోని కందు కూరుపల్లి గ్రామానికి చెందిన టిడిపి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు కమ్మల సుబ్బయ్య సతీ మణి రమణమ్మ దిన కర్మకు శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి టిడిపి అన్ని విధాలుగా అండగా వుంటుందని ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలుకుతామని కుటుంబసభ్యులతో పాటు కుమారుడు యుగంధర్‌కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, తెలుగుయువత నాయకులు శ్యామ్‌బాబు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలేనాయక్, మాజీ సర్పంచు శ్రీనివాసులు, మాజీ జెడ్‌పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, ఓడిచెరువు టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ కన్వీనర్ కేశవ్‌రెడ్డి, మాజీ ఎంపిపి బ్రహ్మానందరెడ్డి, వెంకటరెడ్డి, నంజప్ప, రాజారెడ్డి, నాగేంద్రరెడ్డి, గాయత్రి, భాస్కర్, జయ, రవి, ఈశ్వర్‌రెడ్డి, బోడెప్ప, కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత కంటి శిబిరంలో పాల్గొన్న వైద్యులు

ఓబుళదేవరచెరువు, జూన్ 29, ప్రభాతవార్త

అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొగ్గు సురేష్, మా మెడికల్స్ ఫిరోజ్ ఓడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మా మెడికల్ స్టోర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నల్లమాడ, ఓడిసి, అమడగూరు, గోరంట్ల మండలాల నుంచి కంటి పరీక్షలకు వచ్చిన 133 మందికి వైద్య సిబ్బంది సుధాకర్, రాజేష్, అనిత, అమృత వర్షిని, నాగమణిలు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన 26 మందికి పుట్టపర్తి సత్యమ్మ గుడి సమీపంలోని అల్ట్రా విజన్ ఐ కేర్ అసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్‌లకు సిఫారసు చేసినట్లు వైద్యులు తెలియచేశారు. ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేసిన మా మెడికల్స్ ఫిరోజ్‌కు పలువురు అభినందనలు తెలియచేశారు.

## విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం




నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఓబుళదేవరచెరువు, జూన్ 29, ప్రభాతవార్త

క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసిస్తేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం అవుతుందని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌనిపల్లిలో శనివారం బడికి పోతాం కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు రియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బడి మానేసిన విద్యార్థులను గుర్తించి బడిలో చేర్చడం, పిల్లలు బడి మానకుండా ఉండేటట్లు చూడడం, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు చదువుకుంటునే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగేందుకు దోహదం చేస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యలేని వాడు వింత పశువులాంటి వాడన్నారు. కనుక ప్రతి పిల్లవాడిని బడికి పంపి చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దాడులు వ్యూహాత్మకమే

**మొదటిపేజీ తరువాయి....**రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, మా ప్రభుత్వం దానికి పూర్తి విరుద్ధంగా చెప్పారు. న ఇజమే నేమోనని రాష్ట్ర ప్రజలు నమ్మారు. అయితే తద్విరుద్ధంగా జరుగుతున్న దాడులను ఆపలేకపోవడాన్ని ఏమనాలి..? లోకేష్ యువగళం సందర్భంగా రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం కారమే జరుగుతున్నదని ప్రజలు నమ్ముతున్నారు. రెడ్ బుక్కు లక్ష్యం, ఇటు వైసీపీశ్రేణులు, అటు వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన అధికారులు, పేద ప్రజలపై ఏకకాలంలో దాడి చేయడమే. అందులో భాగమే స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మాజీ టిడిపి అధ్యక్షులు అచ్చన్నాయుడు, హోంశాఖ మంత్రి అనిత, ఉద్యోగులు ప్రభుత్వ సర్వెంట్లు కాదు. మా పార్టీ సర్వెంట్లుగా పని చేయాలని మ ఆట్లాడటం, అంతేకాకుండా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడిన భాష సమాచార మాధ్యమాలలో వచ్చిన సందర్భంగా పోలీసుశాఖ, న్యాయస్థానాలే స్వయంగా సుమోటోఓగా కేసు నమోదు చేయాలి, నోరెత్తకపోవడం అంటే పోలీసు న్యాయస్థానాలు కూడా వీరికి భయపడుతున్నారేమో అన్న అనుమానం కలుగుతోంది. వీటన్నింటిపై వైసీపీ నాయకులు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్, డిజిపి దృష్టికి నేరుగా తీసుకుపోయినా ఎలాంటి మార్పు లేకపోవడం, లేకపోగా మరింత బరితెగించి దాడులు జరుగుతూనే ఉండడం బట్టి ఈ ప్రభుత్వం ఎంచుకున్న మార్గం, పాలించే తీరు అర్థం అవుతుంది. రాజులు పోయారు రాచరికం పోయింది. ప్రాక్షనిస్టులు పోయారు ప్రజాస్వామ్యమే గెలిచింది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఐదేళ్ల ముచ్చటేనని తెలిసి కూడా ఇలా బరితెగించడం అంటే వీరి పతనానికి ఎంతో దూరం లేదు. ఇప్పటికైనా తమ ప్రభుత్వం ముందున్న అతిపెద్ద బాధ్యత, లక్ష్యంపై దృష్టి పెడితే రాబోయే కాలం వీరిదే. లేకుంటే ఐదేళ్ల ముచ్చటగానే ముగిసిపోక తప్పదన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన జనసేన నాయకులు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో జనసేన నాయకులు

యల్లనూరు, జూన్ 29 ప్రభాతవార్త

అనంతపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని యల్లనూరు మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యల్లనూరు మండల కన్వీనర్ ఆదినారాయణ, కార్యకర్తలు శ్రీరాములు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కూడా 3 నెలల బకాయి పెన్షన్ అందించాలి

-సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు




ముదిగుబ్బ, జూన్ 29 ప్రభాతవార్త

జూలై 1న సామాజిక ఫించన్ల పంపిణీలో భాగంగా దివ్యాంగులకు కూడా 3 నెలలతో కూడిన బకాయి డబ్బులు అందచేయాలని మండల సిపిఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనరల్ క్యాటగిరి వృద్ధులు, వితంతులకు 4 వేల రూపాయలు, దివ్యాంగులకు 6 వేల రూపాయలు ఫించన్ మంజూరు చేయడంతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి ఫించన్ కలిపి 7 వేల రూపాయలు ఇస్తామని టిడిపి నాయకులు ఎన్నికల ముందు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాటను నిలుపుకునే ప్రభుత్వంగా ఫించన్ బకాయిలు 1వతేదీన అందచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిగుబ్బ మండలంలో 1671 మంది దివ్యాంగ ఫించన్‌దారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్ పంపిణీ ఇళ్ల వద్దకే వచ్చి పంపిణీ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

నల్లచెరువు, జూన్ 29, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాల పాటిదిన్నె ఆంజనేయస్వామి వారికి శనివారం సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సమక్షంలో సి. రవీంరాజు ఆలయ అర్చకులచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారికి గంధం, కుంకుమ, పాలాభిషేకం, తమలపాకులతో ఆకు పూజలు, సర్ణ సింధూరాలతో ప్రత్యేక పుష్పాలతో సా ్వమివారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లలో వేచి ఉండి ఆంజనేయస్వామివారి దర్శనం చేసుకొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనంకు వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా భజన భక్త బృందం వారిచే స్వామివారి భక్తి గీతాలతో చూపరులను ఆకట్టుకున్నాయి.

## అలరించిన సంగీత విభావరి

తాడిపత్రిఅర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీమార్కండేయస్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం అలరించింది. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గానగంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యం 78వ జయంతి సందర్భంగా శ్రీస్నేహభారతి సంగీత శిక్షణాలయం నిర్వాహకులు మహేష్‌స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్‌పి బాలు మ్యూజిక్ అకాడమి సాంస్కృతిక సంస్థ, తాడిపత్రి శ్రీస్నేహభారతి సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో పల్లవించవా - నాగొంతులో స్వరార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు గాయకులు ఆలపించిన ఎస్‌పి బాలు పాటలు సంగీత ప్రియులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీబహుత్తమ పద్మశాలీయ సంఘం పట్టణ అధ్యక్షులు గడ్డం గణేష్, ప్రముఖులు, సంగీతప్రియులు పాల్గొన్నారు.

## హిజ్రాలు ధృవపత్రం, గుర్తింపు కార్డు పొందాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని హిజ్రాలు ధృవపత్రం, గుర్తింపు కార్డును పొందాలని, సంబంధిత వెబ్ సైట్‌లో తమ వివరాలను పొందుపరిచినా జిల్లా కలెక్టర్, అనంతపురం వారిచే ధృవపత్రం అందించడం జరుగుతుందని, అదే విధంగా ఆధార్ సేవా కేంద్రం వారి ద్వారా ఆధార్‌కార్డు పొందగలరని ఇతర వివరాలకు 08554-232380లో సంప్రదించాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ అనంతపురం సహాయ సంచాలకులు ఎస్.అబ్దుల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## డిపార్ట్‌మెంట్ కన్న తల్లి లాంటిది

- చెడ్డపేరు తీసుకువచ్చేలా ప్రవర్తించ రాదు - ఏఎస్‌డబ్ల్యూఓ సన్మాన సభలో జేడి మధుసూధన్‌రావు



ఏఎస్‌డబ్ల్యూఓ పకీరయ్యను సన్మానిస్తున్న జేడి, ఏఎస్‌డబ్ల్యూఓలు, కార్యాలయం ఉద్యోగులు, వార్డెన్లు

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

ఈ నెల 30వ తేది పదవీ విరమణ పొందుతున్న తాడిపత్రిర అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.పక్కీరయ్యకు శనివారం నగరంలోని సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తాడిపత్రి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఫకీరయ్య 38 సంవత్సరాలు ఎలాంటి మచ్చలేకుండా పదవీ విరమణ పొందుతున్నందున శుభాకాంక్షలు తెలియ జేశారు. తాను పని చేసిన ప్రాంతంలో రిటైర్డ్‌మెంట్ అయ్యే ఉద్యోగులను జిల్లా కార్యాలయంలో సన్మానం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూఓను సన్మానం చేస్తున్నామన్నారు. రిటైర్డ్‌మెంట్ తర్వాత తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి గడపాలని ఆకాంక్షించారు. ఏఎస్‌డబ్ల్యూఓ పక్కీరయ్య మాట్లాడుతూ.. తాను 1996లో ఉద్యోగంలో చేరానని, ఇప్పటికీ 38 సంవత్సరాలు పని చేశానని తెలిపారు. నాకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కన్నతల్లి లాంటిదని, అలాంటి డిపార్ట్‌మెంట్‌కు చెడ్డపేరు తీసుకురాకుండా పని చేశానన్నారు. పేద విద్యార్థులకు సేవ చేసే డిపార్ట్‌మెంట్‌లో నాకు ఉద్యోగం రావడం నా అదృష్టమన్నారు. తన సర్వీసుల్లో ఇప్పటి వరకు తనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామునాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదిన తాడిపత్రి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.పక్కీరయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆదివారం తాడిపత్రిలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హ్యాజరై జయపద్రం చేయాలని కోరారు. అనంతరం జేడితోపాటు ఏఎస్‌డబూల్యఓలు రామ్మోహన్, దామోదర్‌రెడ్డి, రాధిక, కార్యాలయం పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, రవికాంత్, అన్వర్ బాషా, గోవిందమ్మ, ఏఎస్ఓ, రాజేష్, పలువురు వార్డెన్లు, సిబ్బంది కలిసి ఏఎస్‌డబ్ల్యూఓను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

04ATP13_04ATP13.qxd 29-06-2024 PM 10:07 Page 1



# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేతరం

## - డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్



డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్

**ధర్మవరం, జూన్ 29 ప్రభాతవార్త**

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యానేరమవుతుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.సేల్వియా సాల్మన్ అన్నారు. ఈ సందర్భంగా వారు పిసి అండ్ పిఎన్‌డివై యాక్ట్‌పై డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో 11 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని అందులో రెండు ప్రభుత్వ ఆసుపత్రిలలో, 9 ప్రైవేట్ సెంటర్లలో ఉన్నాయని తెలిపారు. ఈ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ఆడపిల్లలు అని తెలిస్తే అబార్షన్ చేయడం లాంటి కార్యక్రమాలు చేయరాదని, ఆడపిల్లలు అని తెలిస్తే అబార్షన్లు చేయడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. అటువంటి వాటిని చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పుట్టపర్తి నుంచి బాబా ఫకృద్దీన్ జిల్లా మాస్ మీడియా ఆఫీస్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, టూ టౌన్ సిఐ అశోక్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజా, వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, సురేష్‌నాయక్, శ్రావణి, రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహా, అన్నమయ్య సేవా సమితి పొరాళ్ల పుల్లయ్య, అయ్యప్ప సేవా కమిటీ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల వద్దకే పెన్షన్

## - ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అబ్దుల్ నబీ



ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అబ్దుల్ నబీ

**ధర్మవరం, జూన్ 29 ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలోని అర్హులైన 6,922 మంది పెన్షన్ దారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జులై 1వ తేదిన ఉదయం 6 గంటల నుంచి పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అబ్దుల్ నబి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన 6,922 మంది పెన్షన్ దారులకు రూ.4కోట్ల 72 లక్షల 88 వేల 500 పంపిణీచేస్తామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని సచివాలయ ఉ ద్యోగులచే జులై 1న పూర్తి దశలో పంపిణీకి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు మేరకు ఏప్రిల్, మే, జూన్ పెంచిన వెయ్యి రూపాయలతోపాటు జులై నెల 4 వేల రూపాయలతో కలిసి 7వేలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. పెన్షన్ దారుల ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని, ఏ ఒక్కరు కూడా సచివలయాల దగ్గర రాకూడదని, ఆయన స్పష్టం చేశారు. పెన్షన్ లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు డయేరియా క్యాంపెయిన్

## - శిక్షణా కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న పీహెచ్‌పీ వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త**

జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలలపాటు జరిగే డయేరియా క్యాంపెయిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని పీహెచ్‌సీలో శనివారం సిబ్బందికు డయేరియా క్యాంపెయిన్‌పై ఆశ కార్యకర్తలు సీహెచ్ఓ (ఎంఎల్‌హెచ్‌పీ), ఏఎన్‌ఎంలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ అతిసారవల్ల మరణాలు సంభవించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కలుషిత నీరు తాగకుండా ఈగలు వాలిన ఆహారం భుజించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చేతుల శుభ్రత గూర్చి వివరించాలన్నారు. అతిసారతో బాధపడేవారికి ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లతో చికిత్స చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆశ కార్యకర్త గ్రామంలో మదర్ క్లబ్‌లో తల్లులకు అతిసార ప్రబలకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సీహెచ్ఓ/ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, నాగసురేఖ, హిమబిందు, రూప, ఏఎన్‌ఎంలు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, అనూష, హేమలత, లలిత, సలీమా తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్ లో 194 కేసులు పరిష్కారం

**గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త**

హైకోర్టు వారి ఆదేశాల మేరకు గుత్తి మండల న్యాయ సేవాసమితి చైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి, గుత్తి సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వనాథచారి ఆధ్వర్యంలో శనివారం గుత్తిలో నేషనల్ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఇందులో ఎస్‌టిసి కేసులు, ఎంవిఒపి కేసులు, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఓఎస్ కేసులు, ఈపి కేసులు, హెచ్‌ఎంఒపిలు, పిఎల్‌సి కేసులు మొత్తం 194 కేసులు పరిష్కారమయ్యారు. ఆయా కేసులకు సంబంధించి ఫైన్ రూపంలో, కాంపెన్సేషన్ రూపంలో మొత్తం 88,40,470 రూపాయలు కక్షదారుల నుండి, కక్షదారుల నుండి ఫైన్ రూపంలో వసూలు చేయడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుత్తి బార్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ పిడి రత్నం, ఏపిపి ఖుస సుధీర్‌రెడ్డి, ఏజిపి తిమ్మారెడ్డి, న్యాయవాదులు ధనుంజయ, శ్రీనివాసులు, మనోహర్, మహమ్మద్‌రసూల్, నూర్‌మొహమ్మద్, ఓబులేసు, కోర్టు సిబ్బంది, టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి పాల్గొన్నారు.



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

# మీరంతా మనస్ఫూర్తిగా ఒప్పుకుంటే బళ్లారి రోడ్డు విస్తరణ చేద్దాం.... ఎమ్మెల్యే కాలవ





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు , ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కుర్నిశెట్టి సమాజం సభ్యులు

**రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:**

రాయదుర్గం పట్టణం అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రజలు ముఖ్యంగా బళ్లారి రోడ్డు, నేసేపేట ప్రజలు మనస్ఫూర్తిగా ఒప్పుకుంటే మీకు ఆమోదయోగ్యంగా అనిపిస్తే రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కుర్నిశెట్టి కళ్యాణమంటపంలో కుర్ని సమాజం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలవకు అభినందనల సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, పట్టణాభివృద్ధిలో మీ నమ్మకాన్ని ఒమ్ముచేయనన్నారు. వ్యాపారస్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలోనే పట్టణానికి మూడు ఫ్లైఓవర్ బిడ్జిలు ఏర్పాటుచేసి జాతీయ రహదారి అనుసందానం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. దీంతో పాటు పట్టణానికి ముఖ్యరహదారి లక్ష్మీబజార్‌లో విస్తరణచేసి ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసినట్లు తెలిపారు. మీ అందరి సహకారంతో రాయదుర్గం పట్టణాన్ని మరింత ఉన్నతంగా అభివృద్ధిచేసి చూపిస్తానని, పట్టణాభివృద్ధి మీ రందరూ సహకరిస్తారని ఆశీస్సున్నట్లు తెలిపారు. అనంతరం కుర్నిశెట్టి సమాజం వారు ఎమ్మెల్యే కాలవకు దుశాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిగల్లు జ్యోతి, మాజీ కౌన్సిలర్లు టంకాశాల హనుమంతు, కౌన్సిలర్ బుల్లారి జ్యోతి, పత్రాల నాగరాజు, శ్రీనివాసులు,

# పింఛన్ల పంపిణీలో టిడిపి శ్రేణులు పాల్గొనండి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త**

జులై 1వ తేదిన జరిగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామ సచివాలయంలోగల ఇంటింటికీ సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పంపిణీ చేయనున్నట్లు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల, బుక్కరాయ సముద్రం, పుట్లూరు, యల్లనూరు మండలాల నుంచి టిడిపి ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు ఇతర పదవుల్లో ఉన్న నాయకులందరూ, కార్యకర్తలు పెన్షన్ పంపిణీ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శనివారం పత్రికాప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పె న్షన్ రూ.7వేలు ఇంటింటికీ అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆవమె సూచించారు.

# పురాన్ని అభివృద్ధి చేసి జనం రుణం తీర్చుకోండి

## - ఎమ్మెల్యే బాలయ్యను కోరిన వైస్‌చైర్మన్ - వేసవి ముగిశాక నీటి ట్యాంకర్లు ఎందుకు





మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ బలరాంరెడ్డి , టిడిపి పక్షనేత డిఇ రమేష్

**హిందూపురం, జూన్ 29 ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణను వరుసగా మూడుమార్లు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ఆదర్శనీయంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరాంరెడ్డి కోరారు. చైర్‌పర్సన్ ఇంద్రజ, కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రోడ్ల విస్తరణ, ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేస్తామని బాలయ్య ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. వైసిపి కౌన్సిలర్లు ఆసిఫ్, శివకుమార్ మాట్లాడుతూ కరువు నిధులు 2.5 కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసేందుకా అన్నట్లుగా వేసవి ముగిశాక ఇప్పుడు ప్రైవేటు ట్యాంకర్లతో ప్రజలకు నీటిని అందించాలని, ఇతర పనుల కోసం ఆ డబ్బులు ఖర్చు పెట్టేందుకు అజెండా ఆమోదం చేయాలని కోరడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై టిడిపి పక్షనేత డిఇ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికీ పట్టణంలో పలుచోట్ల నీటి సమస్య వుందని అవసరమైన చోట్ల మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని అధికారులు వెల్లడించారన్నారు. హిందూపురం అభివృద్ధికి అడ్డు తగలరాదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన సందర్భంగా హిందూపురం ప్రాంతంలో ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో వివక్ష లేకుండా అభివృద్ధి పనులు జరుగుతాయని రమేష్ హామీ ఇచ్చారు. గతంలో అభివృద్ధి పనులకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు అనేకచోట్ల ప్రారంభించలేదని పలువురు కౌన్సిలర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాంటి కాంట్రాక్టర్లను పిలిపించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు ఇతర అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు వెంకటనాగేంద్ర, రాఘవేంద్ర, సతీష్, గిరీష్, రోషన్‌అలీ, డిఇ బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ అధికారుల సేవలు మరికొంత కాలం అవసరం

## - డిఆర్డిఏ పిడి నరసయ్య



మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పిడి నరసయ్య.

**పుట్టపర్తి టౌన్ జూన్ 29 ప్రభాతవార్త**

నిజాయితీ అధికారులు సేవలు ప్రజలకు మరికొంత కాలం అవసరమని శ్రీసత్యసాయి జిల్లా డిఆర్డిఏ పిడి నరసయ్య పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో డిపిఎంగా పనిచేస్తున్న రమణప్ప పదవివిరమణ పొందుతునన్న సందర్బంగా శనివారం ఆర్వి జానకిరామయ్య కళ్యాణమండపంలో జరిగిన సన్మాక కార్యక్రమంలో పిడి నరసయ్య మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తున్న అధికారుల సేవలు మరికొంత కాలం అవసరమని పేర్కొన్నారు.దాదాపు 30 సంవత్సరాల పాటు డీఆడ్డిఏలో పనిచేసిన రమణపన్ప ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాతాంలకు చెందిన ప్రజలతో పాటు ఉద్యోగులతో సఖ్యంగా ఉన్నారని తన చిరకాల మిత్రుడైన రమణప్ప పదవీవరమణ పొందుతుతుండడం ఒకవైపు భాదగా ఉన్నా ఉద్యోగ రిత్యా పదవీవరమణ తప్పదన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఉద్యోగులతో పాటు డిఆర్డీఏ ఉద్యోగులు రమణప్ప పదవీవరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రిని సవితమ్మను కలిసిన (రూట)సభ్యులు



మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న (రూట) సభ్యులు.

**గోరంట్ల జూన్ 29 ప్రభాతవార్త**

రాష్ట్ర బిసి సంక్షేమ మరియు చేనేత శాఖ మంత్రి సవితమ్మను రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రిని పెనుకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో (రూట) స్టేట్ వర్కింగ్ ప్రసిడెండ్ ఫైరోజ్ అహ్మద్ మరియు సభ్యులు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ రాబోయో మెగా డిఎస్సిలో ఉర్దూ ఉపాధ్యాయులు పోస్టులన్నీ భర్తీ చేయాలని అలాగే రాష్ట్రంలో ఎన్నో జడ్పి ఉన్నత పాఠశాలలు మరియు మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉర్దూ సబెక్టు టీచర్లు లేక అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అలాగే చాలా మంది ఉర్దూ మాధ్యమంలో డిఎడ్‌బిఎడ్ అభ్యర్థులు కూడా డిఎస్సీ కోసం ఎదరు చూస్తున్నారని కావున రాబోయే మెగా డిఎస్సీలో అన్ని కెటగిలో నింపాలని కొరారు.

# మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతికి నివాళులు అర్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



నివాళులు అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, జూన్ 29 ప్రభాతవార్త**

మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు, రాజ్య సభ మాజీ సభ్యులు (డిఎస్) శనివారం ఉదయం స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతిక కాయానికి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించి నివాళులు అర్పించారు. డీఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# పిక్నిక్‌స్పాట్ గా నగరవనాన్ని తీర్చిద్దుతాం

## - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



నగరవనంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త:**

పట్టణానికి సమీపంలో ఉన్న నగరవనాన్ని నగరవాసుల సౌలభ్యం కోసం పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన ఆటవిశాఖ అధికారులతో కలిసి నగరవనాన్ని సందర్శించి అధికారులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నగరవనంలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఉల్లాసం కోసం వారంతంలో కొంతసేపు సేద తీర్చుకొనుటకోసం ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు పట్టణ శివారుల్లో నగరవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. గడిచిన ఐదేళ్లల్లో గత ప్రభుత్వం నగరవనాన్ని తీవ్రనిర్లక్ష్యం చేసిందన్నారు. గత పాలకులు ఎక్కడా ఈ వనాన్ని అభివృద్ధిచేసిన పాపాన పోలేదని ఆరోపించారు. ఇప్పుడు అభివృద్ధిలో భాగంగా పనులు పునఃప్రారంభించామని, కొన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు మూడు, నాలుగు గంటల పాటు కుటుంబ సమేతంగా వచ్చి ఈ నగరవనంలో సేద తీరడానికి అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు ఒక మంచి పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు టంకశాల హనుమంతు, పురుషోత్తం, గాజుల వెంకటేశులు, సంపత్‌కుమారీ, పైతోట ఆంజి, పట్టణాద్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయండి

## - టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి

**పుట్టపర్తి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**

నైతిక విలువలు ఏమాత్రం ఉన్న మున్సిపల్ చైర్మెన్ వెంటనే రాజీనామా చేయాలని టిడిపి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి డిమాండ్ చేశారు.శనివారం మున్సిపాలిటీ అత్యవసర సమావేశం చైర్మెన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటివల జరిగిన సాధారణ ఎన్నికలలో మున్సిపాలీటీలో టిడిపికి 4700 ఓట్ల మెజారిటీ వచ్చిందన్నారు.దినిని దీనిని రెఫరెండమ్‌గా తీసుకోని చైర్మెన్ తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు.చైర్మెన్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేవంలో ప్రజల సమస్యలు సమావేశంలో చర్చించాలి తప్ప రాజకీయాలు చేయడం తగదన్నారు.దీంతో రత్నప్ప చౌదరి మాట్లాడుతూ త్రాగునీరు వీధిలైట్లు పారిశుధ్యం పై ఏం చేశారని ప్రశ్నించారు.చైర్మెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న రెండవ వార్డులో నిటీ సమస్య పరిష్కరించాలీని ఇటీవల ఆ వార్డు ప్రజలు మహిళలు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారని గుర్తు చేశారు.వైసిపి కౌన్సిలర్‌లు చెరువుభాస్కర్ రెడ్డి,సూర్యగౌడ్ మాట్లాడుతూ మూడు నెలల నుండి ఏఈ ని నియమించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోడి చెత్త తడి చెత్త తీసుకెళ్లే వాహనాలు కొత్తవి ఉన్న అవి నిరుపయోగంగా పడిఉన్నాయన్నరు.కౌన్సిలర్ లక్ష్మిపతి మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో నీటి సమస్య పారిశుధ్యం లోపించడం తాను అధికారి దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయిందని అన్నారు.గోకులం వెంకటరమణమ్మ మాట్లాడుతూ పారిశుధ్యంపై తాము ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామన్నారు.కమీషనర్ అంజయ్య మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులు అయినందున తాము గట్టిగా పనిచేప్పలేక పోతున్నామన్నారు.నిధుు ఉన్న సమస్యలను ఎందుకు పరిష్కరించలేక పోతున్నారని చైర్మెన్ ప్రశ్నించారు.దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని కమీషనర్ అంజయ్య హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వైస్ చైర్మెన్‌లు,కౌన్సిలర్‌లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మల శ్రీధర్ నూతన కారును ప్రారంభించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల జూన్ 28 ప్రభాతవార్త**

గోరంట్ల మండల టిడిపి నాయకుడు నిత్యశ్రీ జ్యూవెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్‌కు చెందిన నూతన ఫార్చునర్ కారును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ ఆర్థికంగా బలహీన వర్గాలల సంక్షేమం చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ శనివారం ఉదయం టిడిపి పార్టీ కార్యాలయం వద్ద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే కేక్ కట్ చేశారు.టిడిపి నాయకులు కార్యకర్తలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

